రాగం : రచన :

తాళం : సంగీతం :

గానం :

# 140. ఏది వెన్నెల, ఏది వేకువ

ప॥ చీకటులకు వెల్ల వేస్తే వెన్నెలకాదు

తొందరపడి కోడి కూస్తే వేకువ రాదు

మిడిమిడి జ్ఞానం మనిషికి మంచిది కాదు

ఎఱుకలేని బ్రతుకులకు అర్థం లేదు ॥చీకటులకు॥

చ॥1 రంగుంటే చాలదులే పూల పరిమళానికి

హంగుంటే సరికాదు మనిషి ఎదగడానికి

అసలు మర్మమేమిటో తరచి తెలుసుకో

అది నీలోనే దాగున్నది తెరచి చూసుకో ॥చీకటులకు॥

చ॥2 కనులు రెండు చాలవులే చూడటానికి

ఆత్మజ్యోతి వెలగాలి దర్శనానికి

మనుషులందె మాధవుణ్ణి వెతికి పట్టుకో

బీజంలో భూజముంది నిజం తెలుసుకో ॥చీకటులకు॥